క్లుప్తంగా

నీటి ఎద్దడిని నివారించాలి

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల ఎస్సీ కాలనీవాసులకు వారం రోజులుగా తాగునీరు సరఫరా కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాగా ఈ ప్రాంతంలో తాగునీటి బోరు లేకపోవడం, ఇతరాత్ర నీటి వసతులు లేకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాగా ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా చేయడంలో సైతం పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు మహిళలు ఆదివారం ఆరోపించారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు తక్షణమే కాలనీవాసుల తాగునీటి ఇబ్బందులు పరిష్కరించాలని గ్రామప్రజలు కోరుతున్నారు.

విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శులు



విధుల్లో చేరుతున్నట్లు వినతిపత్రం అందజేస్తున్న జూనియర్ కార్యదర్శులు

కోదాడరూరల్ : సమస్యలు పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రకటించడంతో ఆదివారం కోదాడ జేపీఎస్, ఓపీఎస్‌లు విధుల్లో చేరారు. ఈ మేరకు విధుల్లో చేరుతున్నట్లు ఎంపీఓ తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం మండల అధ్యక్షుడు కోలా వెంకటనారాయణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకంతో, సంఘం నాయకుల ఆదేశాల మేరకు విధుల్లో చేరుతున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో అవినాష్, బాలరాజు, నాగలక్ష్మి, కావ్య, స్వాతి, జీవిత తదితరులు ఉన్నారు.

బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలి



సంతకాల సేకరణ చేపడుతున్న మహిళా సంఘం నాయకులు

నేరేడుచర్ల : మహిళా రెజ్లర్లపై లైంగిక దాడులకు పాల్పడుతున్న ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్‌సింగ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని సీపీఐ మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో మహిళా నాయకురాళ్లు సంధ్య, బుచ్చమ్మ, దిశ, సహని, పావని, లక్ష్మి, రమణ, మారెమ్మ తదితరులున్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఏఈఈ శ్రీనివాస్

మఠంపల్లి : మండలంలోని కొత్తదొనబండతండా గ్రామానికి చెందిన పులిచింతల ప్రాజెక్టు ఏఈఈ బానోతు శ్రీనునాయక్ ఆదివారం గ్రామంలో పలువురు నిరుపేద కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె తదితర నిత్యావసర సరుకులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు అభినందించారు. కార్యక్రమంలో బాలు, రామారావు, శంకర్, రేడ్యా, ప్రసాద్, అనిల్, మాంగూ, రమేష్, హేమా, వెంకటేశ్వర్లు, మోహన్‌లాల్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత



విజేతలకు నగదు అందజేస్తున్న సర్పంచ్ నాగసైదయ్య తదితరులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో ఆదివారం హనుమాన్ జయంతి సందర్భంగా నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపొందిన విజేతలకు దాత సర్పంచ్ శాసనాల నాగసైదయ్య నగదు బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి రూ.20,116, ద్వితీయ బహుమతి రూ.15,116, తృతీయ బహుమతి రూ.10,116, చతుర్ధ రూ.5.116లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ చీకూరి రాజారావు, ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వరరావు, సోమయ్య, గ్రామపెద్దలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

రెండు ఆవులు మృతి

మఠంపల్లి : మండలంలోని అవిరేణికుంటతండాలో ఆదివారం రెండు ఆవులు మృతి చెందాయి. గ్రామానికి చెందిన భీక్యానాయక్ తనకున్న రెండు పాడి ఆవులను రోజు మాదిరిగానే మేతకు తీసుకెళ్లాడు. సాయంత్రం ఇంటికి చేరుకున్న ఆవులు మేతమేకుండా అపస్మారక స్థితికి చేరుకున్నాయి. గమనించిన భీక్యానాయక్ పశువైద్యులకు సమాచారం ఇచ్చాడు. వారు ఆవులకు చికిత్స చేసినా ఫలితం లేకుండా పోయింది. కలుషిత ఆహారం తినడంతోనే మృతి చెంది ఉండవచ్చని పశువైద్యులు ప్రాథమిక అంచనాకు వచ్చినట్లు బాధితుడు వాపోయాడు.

నీడ లేదు.. నీళ్లు లేవు



మండు టెండలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలు



చెట్లకు పట్టాలు కట్టుకుని సేదతీరుతున్న ఉపాధి కూలీలు

- పనిప్రదేశంలో కానరాని మౌలిక వసతులు
- ఇబ్బందులు పడుతున్న ఉపాధికూలీలు
- పట్టించుకోని అధికారులు

హుజూర్‌నగర్‌రూరల్ : ప్రతికూలీకి పని కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ప్రతిఏటా ఒక్కో గ్రామంలో రూ.లక్షల్లో చెల్లింపులు జరుగుతున్నా ఉపాధి కూలీలకు పనుల ప్రదేశంలో వసతులు లేకపోవడంతో పాటు భద్రత కరువైంది. ఈ పథకంపై అధికారులు నిర్లక్ష్యం చేస్తుండడంతో కూలీలకు నానాఅవస్థలు పడుతున్నారు. ఎండ నుంచి ఉపశమనానికి నీడ వసతి, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లు ఇవేమి కనిపించడం లేదు. దీంతో పథకం ఆశించిన స్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు. కొన్నిచోట్ల గ్రామంలోని కూలీలందరికీ పని దొరకడం లేదు. చేసిన పనికి డబ్బులు సైతం సకాలంలో అందక ఇబ్బందులు పడుతున్నామని లబ్ధిదారులు వాపోతున్నారు.

ఎండలోనే పనులు..

వేసవిలో ఉదయం 7గంటల నుంచి 12గంటల వరకు పనిచేయాలని అధికారులు చెబుతున్నారు. కానీ ఉదయం 8గంటలకే ఎండలు మండి పోతున్నాయి. ఎండకు త్వరగా అలసిపోతున్నామని, చల్లని నీరు కూడా లేదని, ఇంటినుంచి తెచ్చుకున్న నీళ్ల సీసాలు త్వరగా వేడిగా అవుతున్నాయని కూలీలు అవేదన వ్యక్తం చేస్తున్నారు. నీడలేకపోవడంతో పనిప్రదేశంలోని చిన్నచిన్న చెట కింత సేద తీరాల్సి వస్తుందని వాపోతున్నారు. అంతే కాకుండా కూలీలకు ఇచ్చే గడ్డపార, పారతో పాటు ఇతర సామగ్రి పంపిణీ చేయక మూడేళ్లు అవుతుండడంతో కూలీలే ఇళ్ల నుంచి పనిముట్లు తీసుకెళ్తున్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసి చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఉపాధి కూలీలు ఆరోపిస్తున్నారు.

అందరికీ పనులు కల్పించడం లేదు..

మండలంలో 7వేల116మందికి జాబ్‌కార్డులు ఉండగా ప్రస్తుతం 1400 నుంచి 1500మంది కూలీలు ఉపాధిహామీ పనులు చేస్తున్నారు. మరో రెండు వారాలు గడిస్తే ఉపాధిహామీ పనులు చేసే కూలీల సంఖ్య ప్రస్తుతం దానికంటే రెండింతలు పెరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వేసవిలో ఎండలు మండుతుండడంతో ఉపాధికూలీలకు పనిప్రదేశంలో టెంట్, తాగునీరు, ప్రథమ చికిత్స కిట్లను ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో పనులు కల్పించాలని ఆయా గ్రామాల కూలీలు కోరుతున్నారు.

పనిప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి



ఉపాధిహామీ పనులు చేస్తున్న ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి. వేసవిలో ఎండల తీవ్రత పెరగడంతో పనులు చేయడానికి ఇబ్బంది పడుతున్నాం. ఇంటి నుంచి తీసుకెళ్తున్న నీళ్ల ఎండకు వెడెక్కుతున్నాయి. పనిముట్లు సైతం కాలుతున్న నేపథ్యంలో పనులు సైతం చేయలేకపోతున్నాం. ఇప్పటికైనా అధికారులు స్పందించి పని ప్రదేశాల్లో తగిన సదుపాయాలు కల్పించాలి.

– గువ్వల ఆంజనేయులు, ఉపాధి కూలీ, బూరుగడ్డ

వసతులు కల్పించాలని ఆదేశాలు ఇచ్చాం



ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమయ్యే సదుపాయాల కల్పనకు కృషిచేస్తాం. నాలుగేళ్ల నుంచి ప్రభుత్వం నుంచి పనిముట్లు, టెంట్లు అందడం లేదు. ఎండ తీవ్రతను బట్టి అవసరమైన చోట పంచాయతీ ఆధ్వర్యంలో టెంట్లు ఏర్పాటు చేయాలని ఆదేశాలిచ్చాం. పని ప్రదేశాల్లో కూలీలకు అవసరమయ్యే ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నాం.

– శాంతకుమారి, ఎంపీడీఓ, హుజూర్‌నగర్

కార్మికుల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయం

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



మేడే ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి తదితరులు

గరిడేపల్లి : కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెలిదండ గ్రామంలో మేడే ఉత్సవాల్లో భాగంగా గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన మేడే ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని ఆరోపించారు. కార్యక్రమంలో నియోజకవర్గ కార్మిక సంఘం నేత పచ్చిపాల ఉపేందర్, ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ప్రధాన కార్యదర్శి పార్థసారధి, వెలిదండ సర్పంచ్ ఆదూరి పద్మ కోటయ్య, ఎంపీటీసీ రవివిజయ, పెండెం వీరస్వామి, బాలకృష్ణ, లక్ష్మివెంకట్‌రెడ్డి, రాంమోహన్, సోమయ్య, అనిల్, వీరయ్య, రేణుక, తదితరులున్నారు.

రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలి



సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

హుజూర్‌నగర్ : బత్రాజుల కులస్తులకు అన్ని పార్టీలు రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించాలని ఆ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు విలాసకవి రామరాజు అన్నారు. ఆదివారం పట్టణంలో నిర్వహించిన సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వివిధ పార్టీలు వారికి రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించి సీట్లు కేటాయించాలన్నారు. ఆర్థికంగా వెనుకబడిన బత్రాజుల కుటుంబాలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు, అర్హులైన వారికి వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలని కోరారు. నియోజకవర్గ కేంద్రాల్లో కల్యాణ మండపం, కుల భవనాల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలన్నారు. యువతకు ప్రభుత్వం ఉపాధి కల్పించాలని కోరారు. అనంతరం సంఘం రాష్ట్ర కార్యదర్శి బి.శ్రీనివాసరాజు, జిల్లా అధ్యక్షుడు బి.రఘురామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.శేషంరాజు సమక్షంలో జిల్లా యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పి.రఘురామరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎస్.గణపతిరాజులతో పాటు మరో 9మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకుని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సీతారామరాజు, నరసింహారాజు, మహేష్‌రాజు, రామలింగరాజు, శైలజ, వేణుగోపాల కృష్ణంరాజు, రామరాజు, లక్ష్మణ్ ఉన్నారు.

'ఉపాధి' చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్న మోదీ



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న రాములు

మునగాల : కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేయాలని చూస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు ఆరోపించారు. ఆదివారం మండలంలోని కృష్ణానగర్ గ్రామ పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి పనుల ప్రదేశాన్ని ఆయన సందర్శించి కూలీలతో మాట్లాడారు. అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధిహామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ బడ్జెట్‌లో కుదిస్తుందని విమర్శించారు. ఈ చట్టంలో పేద వ్యవసాయ కూలీలకు అనేక సౌకర్యాలు లేకుండా చట్టానికి ఉరివేస్తున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. చట్టాన్ని సవరించి కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్లు దోచిపెడుతున్నారన్నారు. కేంద్ర బడ్జెట్‌లో ఏటా రూ.లక్షా50వేల కోట్లు కేటాయించాల్సింది పోయి ప్రస్తుత బడ్జెట్‌లో కేవలం రూ.65వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. సంవత్సరానికి 200రోజుల పనిదినాలు కల్పించి రోజుకు రూ.600కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు జానయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఆరె.రామకృష్ణారెడ్డి, మండల నాయకులు కిన్నెర వెంకన్న, లక్ష్మమ్మ, దాసరి శ్రీను ఉన్నారు.

చర్చిలో ఘనంగా మదర్స్ డే వేడుకలు



కోదాడఅర్బన్ : మదర్స్‌డే సందర్భంగా మాతృమూర్తులను సత్కరించిన పాస్టర్ యేసయ్య



హుజూర్‌నగర్ : బాలింతకు పండ్లు పంపిణీ చేస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్, ట్రస్ట్ సభ్యులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని నయానగర్ బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో మదర్స్‌డేను పురస్కరించుకుని పలువురు మాతృమూర్తులను ఆదివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాస్టర్ యేసయ్య మాట్లాడుతూ.. మానవ మనుగడకు తల్లి దేవుడు అనుగ్రహించిన గొప్ప వరమని, తల్లి తన బిడ్డలను ఎన్ని కష్టాలు వచ్చినా కడుపులో పెట్టుకుని బిడ్డల సంక్షేమం కోసం, అభివృద్ధికోసం, ఆరోగ్యంకోసం తనను తాను త్యాగం చేసుకుంటూ పోషిస్తుందన్నారు. తల్లి రుణం జన్మజన్మలకు రుణపడి ఉంటుందన్నారు. అదే విధంగా పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కోఆప్షన్ క్రిస్టియన్ మైనార్టీ సభ్యురాలు వంటపాక జానకీయేసయ్య, కోటయ్య, జగ్గునాయక్, కేవీ ప్రసాద్, కల్యాణబాబు, లలిత, మోజస్, మేరమ్మ, భాగ్యశ్రీ, ప్రమీల, సువార్త, భద్రీనాథ్, హారిక, జావలి, బన్నీ, అభిషేక్, ప్రణీత్, జానీ తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలో మాతృ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనని చిల్డ్రన్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బాలింతలకు, నిరుపేదలకు పండ్లు, దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ నిర్వాహకులు పి.స్రవంతి, ఎం.జ్యోతి మున్సిపల్ వైస్‌చైర్మన్ జె.నాగేశ్వరరావు, ఎం.రాంబాబు, డి.బాబురావు, పి.నరసింహారావు, కుమార్, సైదులు, లక్ష్మణరావు, రాజేష్, భాను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న భీమయ్యగౌడ్

నడిగూడెం : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యుడు కొండా భీమయ్యగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఉద్యమం చేస్తుంటే కార్యదర్శులను ప్రభుత్వం వేధిస్తుందని ఆరోపించారు. తెలంగాణలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉండరని చెప్పిన సీఎం కేసీఆర్ నేడు పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమయ్యారన్నారు. సమావేశంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పిల్లుట్ల శ్రీను, నాయకులు కందుకూరు ఉపేందర్, పాతకొట్ల శ్రీను, జ్యోతి, నాగబాబు, నాగయ్య, సురేష్ తదితరులు ఉన్నారు.

సీసీరోడ్లు, డ్రెయినేజీ పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న గెల్లి రవి

హుజూర్‌నగర్ : మున్సిపాలిటీలోని 2వ వార్డులో రూ.6.50లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను బీఆర్ఎస్ జిల్లా నాయకుడు గెల్లి రవి కౌన్సిలర్ జక్కుల శంభయ్యతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రూ.3లక్షలతో సీసీరోడ్డు, రూ.2లక్షలతో డ్రెయినేజీ నిర్మాణ పనులు, రూ.1.50లక్షలతో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్మించిన మురుగుదొడ్ల పనులు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం అదే వార్డులో భర్తను కోల్పోయిన నిరుపేద మహిళకు 50కేజీల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, కౌన్సిలర్ వి.నాగేశ్వరరావు, అంగన్‌వాడీ టీచర్ శాంతరాజ్యం, నాయకులు సాయిరాంగౌడ్, నవీన్‌రెడ్డి, సైదులు, హరికృష్ణగౌడ్, నరసింహారావు, సైదులు, మల్లయ్య, మక్బూల్, లింగయ్య పాల్గొన్నారు.

నేటినుంచి సీఎం కప్ క్రీడలు

మోతె : మండలంలోని మామిళ్లగూడెం జెడ్పీ పాఠశాలలో నేటి నుంచి (సోమవారం) మండల స్థాయి సీఎం కప్ క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటాచారి ఆదివారం తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని 15నుంచి 36 సంవత్సరాలలోపు వయస్సు గల యువతీ, యువకులు ఈ క్రీడల్లో పాల్గొనాలని కోరారు. ఆసక్తి ఉన్న యువ క్రీడాకారులు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌ల్లో పాల్గొని తమ నైపుణ్యం పెంపొందించుకోవాలన్నారు. వివరాలకు డీఆర్‌డీఓ పీడీ సూర్యాపేట కార్యాలయంలో 9848801646ను సంప్రదించాలన్నారు.

నడిగూడెం : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం నుంచి మూడు రోజుల పాటు సీఎం కప్ మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యం.యర్రయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 18సంవత్సరాల నుంచి 36సంవత్సరాలలోపు యువతీ, యువకులకు ఈ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పోటీలను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రీడల్లో మండలానికి చెందిన క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో హనుమాన్ జయంతి వేడుకలు



హుజూర్‌నగర్‌రూరల్ : అన్నదానంలో పాల్గొన్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : పూజల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతి



మునగాల : వేడుకల్లో పాల్గొన్న భక్తులు



కోదాడరూరల్ : రెడ్లకుంటలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, భక్తులు



హుజూర్‌నగర్ : పూజల్లో పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి దంపతులు

కోదాడఅర్బన్ : పట్టణంలోని పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి పంచామృతాలతో పాటు సింధూరంతో అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం స్వామికి ఆకుపూజ నిర్వహించి పుష్పాలంకరణగావించారు. పట్టణంలోని అనంతగిరి రోడ్డులోని ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీరంగాపురం ఆంజనేయస్వామి ఆలయంలో, వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలోని అభయాంజనేయ స్వామి ఆలయంలో, బాలాజీనగర్‌లోని అభయాంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. కాగా అనంతగిరి రోడ్డులోని ఆంజనేయస్వామికి రజతోత్సవ వేడుకల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేపట్టారు. అనంతరం దాతల సహకారంతో ఆయా ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీగుంటిరఘునాథస్వామి ఆలయంలో అనువంశిక ధర్మకర్త, ఆలయ చైర్మన్ గుడుగుంట్ల రంగయ్య, ఈఓ వెంకట చలపతి, సభ్యులు షేకు శ్రీనివాసరావు, ఈదుల కృష్ణయ్య, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్ అంజయ్య, అన్నదాన నిర్వాహకుడు దేవరశెట్టి హనుమంతరావు, అర్చకులు రాఘవాచార్యులు, అరుణ్‌కుమార్, ప్రవీణాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెడ్లకుంట, కూచిపూడి గ్రామాల్లో గల ఆంజనేయస్వామి ఆలయాల్లో స్వామి వారికి పలు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారిశేషు, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సర్పంచ్‌లు సాధినేని లీలాఅప్పారావు, సురేష్, ఎంపీటీసీలు శంకరశెట్టి కోటేశ్వరావు, పుల్లయ్య, జగన్ ఉన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, అర్చన, పంచామృతాలతో అభిషేకం, తమలపాకులతో సింధూరం, అనంతరం స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అదేవిధంగా కోదాడ మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సాతులూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ శాసనాల నాగసైదయ్య, ఎంపీటీసీ చీకూరి రాజారావు, యరగాని నాగన్నగౌడ్, మల్లికార్జునరావు, సుందరయ్య, బ్రహ్మం భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మేళ్లచెరువు : మండలంలోని ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని రేవూరు గ్రామంలోని అభయాంజనేయస్వామి దేవాలయంలో స్వామివారికి పూజలు నిర్వహించారు. అదేవిధంగా పలు గ్రామాల్లో అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

చిలుకూరు : మండలంలోని ఆయా గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

మునగాల : మండల కేంద్రంలో గల శ్రీరామలింగేశ్వర హనుమాన్ దేవాలయంలో ఆదివారం ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించినట్లు దేవాలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు తూముల వీరస్వామి, గంధం అంజయ్య తెలిపారు. కాగా గ్రామానికి చెందిన అలుగుబెల్లి సీతారామిరెడ్డి–సుధ దంపతులు శ్రీహనుమాన్ పతాకావిష్కరణ చేయగా అర్వపల్లి శంకర్–ఉష దంపతులు అఖండ దీపారాధ కార్యక్రమం నిర్వహించారు. పెనుగొండ శ్రీనివాస్–ఝాన్సీ దంపతులు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించినట్లు వారు తెలిపారు. హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో 108మార్లు హనుమాన్ చాలీసా పారాయణం కొనసాగించారు.

గరిడేపల్లి : మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పూజారులు సుదర్శనం శ్రీనివాసచార్యులు, రాజన్‌చార్యులు, రవికుమార్, రాయపోలు శ్రీరామశర్మ, భద్రశర్మ, నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : మండలంలోని ఆయా గ్రామాల్లో హనుమాన్ జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్ల, నేరేడుచర్లలోని ఆంజనేయస్వామి దేవాలయం, నర్సయ్యగూడెంలోని ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. ముందుగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.

నడిగూడెం : మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని శ్రీఆంజనేయస్వామి ఆలయాల్లో ఆదివారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని దొండపాడులో హనుమాన్ జయంతిని ఆదివారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అభయాంజనేయ స్వామి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. విగ్రహం వద్ద కోలాట ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బా భాగ్యరెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్న అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని గోవిందపురంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం హనుమజ్జయంతిని ఘనంగా జరుపుకున్నారు. కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి ప్రారంభించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ చైర్మన్ కె.వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి, కౌన్సిలర్లు సౌజన్య ధనుంజయ్, ఫణి రాంరెడ్డి, శంభయ్య, జెడ్పీటీసీ సైదిరెడ్డి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 3వార్డులో శ్రీ సువర్చల ఆంజనేయ స్వామి వార్లకు లక్ష తమలపాకుల పూజ నిర్వహించారు. కార్యక్రమంలో పూజారులు కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



కోదాడఅర్బన్ : బాలాజీనగర్ ఆంజనేయస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న రుత్వికులు



హుజూర్‌నగర్ : గోవిందపురంలో యాగంలో పాల్గొన్న ఆలయ కమిటీ సభ్యులు



గరిడేపల్లి : ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆర్థికసాయం అందజేత



పెళ్లి కూతురుకు పట్టుచీర, రూ.10వేలు అందజేస్తున్న రఘు

మఠంపల్లి : మండలంలోని వరదాపురంలో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి ఓజో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఓ పట్టుచీర, రూ.10వేలు ఆర్థికసాయంగా ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదింటి ప్రతి చెల్లెమ్మకు నేను అండగా ఉంటానని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కుక్కల వెంకన్న, కె.శివారెడ్డి, ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌ఐపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

మేళ్లచెరువు : జగిత్యాల రూరల్ ఎస్‌ఐగా విధులు నిర్వర్తిస్తున్న అనిల్‌యాదవ్‌పై సస్పెన్షన్ ఎత్తివేయాలని యాదవ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని రేవూరు గ్రామంలో నిర్వహించిన సమావేశంలో సంఘం మండల అధ్యక్షుడు సాధం గంగయ్యయాదవ్, చింతలపాలెం మండల అధ్యక్షుడు చిర్రా శ్రీనివాస్‌యాదవ్ మాట్లాడారు. ఎస్‌ఐ అనిల్‌ను సస్పెండ్ చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం అతడిపై సస్పెన్షన్ ఎత్తివేయకపోతే రాష్ట్రంలోని యాదవులు ప్రభుత్వ తీరుపై పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాగుల నాగరాజుయాదవ్, గురవయ్యయాదవ్, సూర్య, నర్సింహారావు పాల్గొన్నారు.

గీత కార్మికుడి మృతికి నివాళి

కోదాడరూరల్ : మండల పరిధిలోని తొగర్రాయికి చెందిన గీత కార్మికుడు వట్టికూటి శ్రీను శనివారం ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. దీంతో ఆదివారం ఆయన మృతదేహాన్ని గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సంపెట ఉపేందర్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా వెంటనే వచ్చేందుకు కృషి చేస్తామన్నారు. నివాళులర్పించిన వారిలో సర్పంచ్ దొంగల లక్ష్మీనారాయణ, బాలెబోయిన వెంకయ్య, కొండలు, వీరబాబు, ఉపేందర్, శ్రీను, శ్రీరాములు తదితరులు ఉన్నారు.